www.aksharadarbar.com
శుక్రవారం 07, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :106 | పేజీలు : 05 | వెల : 05

మహిళ దొంగ అరెస్టు

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఒంటరి మహిళా రోగులను లక్ష్యంగా చేసుకొని గొలుసు చోరీలకు పాల్పడుతున్న మహిళా దొంగను మట్టేవాడ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ మహిళా కిలాడీ నుండి పోలీసులు రెండు లక్షల యాభై వేల రూపాయల విలువైన 35 గ్రాముల బంగారు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

— అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

04

గ్రూప్ -1 పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత

- 35 వేల మంది అభ్యర్థులకు 76 సెంటర్లు
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

04

కవితపై చార్జి షీటు దాఖలు

03



అక్షర దర్బార్, ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ(సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వేష్టిగేషన్) బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై అడిషనల్ చార్జ్ షీట్ నమోదు చేసింది. అంతకుముందు ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరు సప్లిమెంటరీ చార్జ్ షీట్‌లను దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆప్ లీడర్లకు కిక్ బ్యాక్‌ల రూపంలో రూ.వంద కోట్లను కవిత అందించినట్లు ఈడీ తెలిపింది.

- వరంగల్ నగరం బయట ప్రత్యేక గోదాంలు
- దిగుమతి సరుకు ఈ గోదాముల్లోనే డంప్
- ఆ తర్వాత నేరుగా అమ్మకందారులకు సరఫరా
- వివరాలు సేకరిస్తున్న ప్రభుత్వ నిఘా విభాగాలు
- వెలుగులోకి వస్తున్న కొత్త డాన్ లు, వ్యాపారుల పేర్లు
- చర్చనీయమైన 'అక్షర దర్బార్' కథనం

శివార్లలో డంప్‌లు

గుట్కా డాన్ లు నిషేధిత గుట్కా, పాన్ మసాలా నిలువలను వరంగల్ మహానగరం శివార్లలో డంప్ చేస్తున్నట్లు తెలిసింది. ఈ డంప్ ల నుంచి వాహనాల ద్వారా తమకు టచ్ లో ఉన్న అమ్మకందారులకు గుట్కా, పాన్ మసాలాల ఉత్పత్తులను సరఫరా చేస్తున్నట్లు సమాచారం. తాజాగా గుట్కా, పాన్ మసాలాలపై నిషేధం అమల్లోకి రావడంతో ప్రస్తుతం గుట్కా వ్యాపారంపై చర్చ తెరపైకి వచ్చింది. గతళమే 24 నుంచి గుట్కా, పాన్ మసాలా ఉత్పత్తులపై ఏడాది పాటు నిషేధం విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయటం, అయినా వరంగల్ లోని గుట్కా డాన్ లు కొందరు పెద్ద మొత్తంలో గుట్కా, పాన్ మసాలాల ఉత్పత్తులను దిగుమతి చేసుకొని అమ్మకందారులకు సరఫరా చేస్తుండటంపై గురువారం 'అక్షర దర్బార్' పత్రికలో 'బ్యాన్ బిజినెస్' శీర్షిక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గుట్కా డాన్ లు, రవాణా, అమ్మకం దారుల్లో కలకలం సృష్టించింది. నిషేధం అమల్లోకి వచ్చినప్పటికీ గుట్కా, పాన్ మసాలా రవాణా, నిలువలు, అమ్మకాలు యధాతధంగా కొనసాగుతుండటం చర్చనీయాంశమైంది. 'అక్షర దర్బార్' కథనంతో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఇపుడు నిషేధిత గుట్కా, పాన్ మసాలా ఉత్పత్తుల రవాణా, నిలువలు, విక్రయాలపై దృష్టి సారించారు.

–అక్షర దర్బార్, నిఘా విభాగం

పనులు వేగవంతం చేయండి

గత ప్రభుత్వంలో 94 వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం మేడిగడ్డ ప్రాజెక్టులు నిరుపయోగమాయ్యాయని గత ప్రభుత్వం చేసిన అప్పుకు వడ్డీ కడుతున్నామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం అన్నారం మేడిగడ్డ పురోగతి పనులను పర్యవేక్షించడానికి వచ్చిన మంత్రి మేడిగడ్డ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలోనే అక్టోబర్ 21న మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగిపోయిందని తమ ప్రభుత్వం డిసెంబర్ 7న కొలువు తీరిందని ఆ తర్వాత వెంటనే దేశంలోనే బ్యారేజ్ డ్యామ్ లకు పేరుగాంచిన పార్లమెంటులో చట్టబద్ధంగా ఉన్న ఎన్ డీ ఎస్ ఏ సంస్థకు లేఖ రాసి ప్రాజెక్టు లోపాలను తెలుపాలని కోరామని అన్నారు. దాంతో సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ ఏర్పడి పలుసార్లు డ్యాములను సందర్శించి లోపాలను కనుగొని మధ్యంతర నివేదికలు ఇచ్చిందని ఆ నివేదికల ఆధారంగానే పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు.

- అక్షర దర్బార్, మహాదేవపూర్

- ఎన్డీఎస్ఏ నివేదికల ఆధారంగానే పునరుద్ధరణ పనులు
- 94 వేల కోట్లకు వడ్డీ కడుతున్నాం
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అన్నారం మేడిగడ్డ ప్రాజెక్టుల సందర్శన

04

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ట్రాన్స్ పోర్ట్ యజమానులు స్థానిక లారీలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

- లేకుంటే ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీలను రద్దు చేయిస్తా
- అసోసియేషన్ లో కొత్తవారికి అవకాశం ఇవ్వాలి
- నూతన కార్యవర్గం మంచి పనులు చేస్తూ ముందుకు సాగాలి
- అసోసియేషన్ కు నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- ఎమ్మెల్యే సమక్షంలో అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి బొగ్గు గనుల నుండి బొగ్గును రవాణా చేసే కోల్ ట్రాన్స్ పోర్ట్ యజమానులు స్థానిక లారీల వారికే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని లేని పక్షంలో ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీలను రద్దు చేయిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ది కాకతీయఖని లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేకు అసోసియేషన్ నూతన కార్యవర్గం లారీ యజమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ది కాకతీయఖని లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ (భూపాలపల్లి) అధ్యక్షుడు మేకల చంద్రయ్య, ఉపాధ్యక్షుడు కౌటం సురేందర్ , ప్రధాన కార్యదర్శి ఎండి అన్వర్ పాషా, సహాయ కార్యదర్శి ఎనగంటి రమేష్ ,కోశాధికారి తక్కల్ల పల్లి తిరుపతిరావు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి బతుకుదెరువు కోసము వచ్చి స్థిరపడిన వారు ఉన్నారని, అలాంటి వారికి అసోసియేషన్ లో అవకాశం ఇవ్వాలని కోరారు. అదే సమయంలో ట్రిప్పులు పడడానికి భూపాలపల్లి బొగ్గు గనుల నుండి ఉత్పత్తి అయిన బొగ్గు ఇతర ప్రాంతాలకు తరలించే ట్రాన్స్ పోర్ట్ యజమానులు స్థానిక లారీ యజమానులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ట్రాన్స్ పోర్ట్ యజమానులతో స్వయంగా నేను సమావేశం నిర్వహిస్తానని ప్రథమ ప్రాధాన్యత ఇవ్వని ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీలను రద్దు చేయించడానికి కూడా వెనకాడ బోనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ అసోసియేషన్ 1997లో నేను జెడ్పీటీసీగా ఉన్న సమయంలోనే బీజం వేయడం జరిగిందని, నాడు సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడు చెప్పిన మాటలు అన్ని నేడు నిజమవుతున్నాయని అన్నారు. కిస్తీలు కట్టలేక అప్పులు చెల్లించలేక పలువురు లారీ యజమానులు ఇబ్బంది పడుతున్న విషయం తనకు తెలుసని అన్నారు. అలాంటి పరిస్థితి ఉండవద్దన్నారు. అసోసియేషన్ భూమిని కొంత కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఈ విషయం మీకు తెలుసో తెలియదో అని లారీ యజమానులని ఉద్దేశించి ఎమ్మెల్యే అన్నారు. అధికార యంత్రాంగానికి ఆదేశాలిచ్చి అసోసియేషన్ భూమిని సర్వే చేయించి హద్దులు పాతించి భూమిని కాపాడే బాధ్యత తనదేనన్నారు. అసోసి

యేషన్ కు ఉన్న మొత్తము 5 ఎకరాల 20 గుంటలు భూమిని అసోసియేషన్ పేరిట పట్టాదారు పాస్ పుస్తకం కూడా ఇప్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అసోసియేషన్ కు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు . ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో కోల్ ట్రాన్స్ పోర్ట్ భూపాలపల్లి అధ్యక్షుడు శిరప అనిల్ కుమార్, కౌన్సిలర్లు ముంజాల రవీందర్, శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య, బుర్ర కొమురయ్య , క్యాతరాజు సాంబమూర్తి, పైడిపల్లి రమేష్, అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, లారీ అసోసియేషన్ సీనియర్ నాయకులు చెరుకు తోట శ్రీరాములు, నూకల నరసింహారెడ్డి, రొడ్డ రవీందర్ , దొంగల ఐలయ్య, గూడెపు చందర్, బాలుచందునాయక్ అధిక సంఖ్యలో లారీ యజమానులు పాల్గొన్నారు.

భూపాలపల్లి అడవుల్లో చిరుత పులి సంచారం

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవుల్లో చిరుతపులి సంచరిస్తుంది జిల్లాలోని మలహార్ మండలం బొగ్గుల వాగు ప్రాజెక్టు (ఎడ్ల పల్లి)సమీప అడవుల్లో చిరుతపులి పాదముద్రలను స్థానికులు గుర్తించి అటవీ అధికారులకు సమాచారం అందించారు చిరుత పులి సంచారము ఎటువైపు ఉందనే విషయమై ట్రాకింగ్ ద్వారా అటవీ అధికారులు గుర్తించే పనిలో ఉన్నారు. బొగ్గుల వాగు ప్రాజెక్టు సమీప అడవుల్లో చిరుత పులి పాదముద్రలు ఉన్నాయనే విషయము తెలుసుకున్న సమీప గ్రామాల ప్రజలు ఒకింత భయాందోళనలో ఉన్నారు ఈ విషయమై కొయ్యూరు అటవీ క్షేత్రపు అధికారి కిరణ్ ను ఫోన్లో సంప్రదించగా బొగ్గుల వాగు ప్రాజెక్టు సమీపంలోని ఎడ్లపల్లి బీట్ పరిధి అడవుల్లో చిరుత పులి సంచరించిన విషయం వాస్తవమేనని అయితే వర్షానికి పాదముద్రలు చెరిగి పోయాయి అని పులి ఎటువైపు వెళ్లిందని విషయమై ట్రాకింగ్ చేస్తున్నామని అటవీ రేంజ్ ఆఫీసర్ తెలిపారు

అనుమానాస్పద స్థితిలో మున్సిపల్ ఉద్యోగి మృతి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో అనుమానాస్పద స్థితిలో మున్సిపల్ ఉద్యోగి రమేష్ మృతి చెందాడు. భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న రమేశ్ తన ఇంట్లో బాత్రూంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు. భార్య పిల్లలు ఊరికి వెళ్లారు. సంఘటన స్థలానికి భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకొని క్లూస్ టీం తో విచారణ చేపడుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య..

హెచ్ఎం అచ్చ సుదర్శన్

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో రెండవ రోజు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు హాండ్ మైకు పట్టుకుని గ్రామంలో తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రత్యేకతలను తెలియజేస్తూ ఇల్లు ఇల్లు తిరుగుతూ విద్యార్థులను నమోదు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తల్లి తండ్రులతో మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, శీలం సరిత, తాళ్లపల్లి మంజుల పాల్గొన్నారు.

అశోక్ నగర్ లో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు

వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు

ఖానాపురం, అక్షర దర్బార్ : ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో కోయకుల ఆదివాసీ ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. ఈపూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ , వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలందరికీ అశోక్ నగర్ గ్రామ ప్రజలందరికీ పెద్దమ్మ తల్లి కరుణ కటాక్షాలు ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్తి శ్రీనివాస్ గౌడ్, కోయ కుల సంఘం దొర వట్టం పేరుమన్న, పటేల్ కొట్టెం నర్సయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునేందర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ముసుకు మోహన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి కర్ల రాజేందర్, యూత్ కార్యదర్శి దొడ్డ మురళి, బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కదురు సారయ్య, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు జాడి వెంకటేష్ పాల్గొన్నారు.

9న మోడీ ప్రమాణ స్వీకారం

అక్షర దర్బార్, ఢిల్లీ: నరేంద్ర మోడీ ప్రధానిగా జూన్ 9న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ విషయాన్ని బీజేపీ అగ్రనేత ప్రహ్లాద్ జోషి ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో తెలిపారు. ఇదే సమావేశంలో ప్రధాని మోడీని ఎన్డీయే లోక్‌సభ పక్షనేతగా ఎన్నుకున్నారు. మరోవైపు, ఈ సమావేశంలో ప్రధాని మోడీ పై తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ప్రశంసలు కురిపించారు. భారత ప్రధానిగా వరుసగా మూడోసారి జూన్ 9వ తేదీ సాయంత్రం నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సమావేశానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నాయకులైన తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, ఎల్జేపీ నాయకుడు చిరాగ్ పాశ్వాన్, హిందూస్థానీ అవామీ మోర్చా అధ్యక్షుడు జితన్ రామ్ మాంఝీ, అనుప్రియ పటేల్‌తోపాటు ఎన్డీయే ఎంపీలు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోనే ప్రధాని మోడీని ఎన్డీఏ లోక్‌సభ పక్షనేతగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించారు. రాజ్‌నాథ్ ప్రతిపాదనను బీజేపీ నేతలు అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేడీఎస్ అగ్రనేత కుమారస్వామి బలపరిచారు. అలాగే మోడీ నాయకత్వాన్ని సమర్థిస్తూ ఏకగ్రీవ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్ ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని ఎన్డీఏ కూటమిలోని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. మోడీ నాయకత్వానికి లాంఛనంగా ఆమోదముద్ర వేశాయి.

ఏకాభిప్రాయం సాధించడమే లక్ష్యం - మోడీ

అక్షర దర్బార్, ఢిల్లీ: ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలో ఏకాభిప్రాయం సాధించడమే ఎన్డీఏ లక్ష్యమని నరేంద్ర మోడీ తెలిపారు. ఎన్డీఏ కూటమి నేషన్ ఫస్ట్ అనే సిద్ధాంతానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఢిల్లీలోని పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో శుక్రవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నరేంద్ర మోడీ ఈ మేరకు ప్రసంగించారు. ఎన్డీఏ 3.0 ప్రభుత్వంలో తీసుకునే అన్ని నిర్ణయాల్లో ఏకాభిప్రాయం ఉండేలా కృషి చేస్తానని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. 'నేషన్ ఫస్ట్' అనే సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న ఆర్గానిక్ కూటమి ఎన్డీఏ అని అభివర్ణించారు. రాబోయే పదేళ్ల ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో సుపరిపాలన, అభివృద్ధి, నాణ్యమైన జీవితం అనే అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తామని తెలిపారు. అలాగే పౌరుల జీవితాల్లో జోక్యాన్ని తక్కువ చేస్తామని చెప్పారు. దేశ చరిత్రలో ఎన్డీఏనే అత్యంత విజయవంతమైన కూటమి అని మోడీ అన్నారు. విజయవంతంగా మూడు పర్యాయాలు పూర్తి చేసుకుని నాలుగో పర్యాయంలోకి అడుగుపెడుతుందని తెలిపారు. ఎన్డీఏ అధికారం ఏకమైన కూటమి కాదని, నేషన్ ఫస్ట్ అనే సిద్ధాంతానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈవీఎంల విశ్వసనీయత, ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించిన వారు లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత నోరు మూశారని, ఇదే ప్రజాస్వామ్యం బలం అని నరేంద్ర మోడీ అన్నారు. ఇండియా కూటమి వారు ఈవీఎం, ఆధార్ వంటి సాంకేతిక పురోగతిని ప్రశ్నించినప్పుడే, వారు మునుపటి శతాబ్దానికి చెందిన వారని అర్థమైందని ఎద్దేవా చేశారు. 2024 లోక్‌సభ ఫలితాలు ఎన్డీయే కూటమికి గ్రాండ్ విక్టరీగా తాను భావిస్తున్నట్లు, కానీ 'ఇండియా' తమ విజయాన్ని తిరస్కరించడానికి ప్రయత్నించిందని చెప్పారు. ఈ ఫలితాల ద్వారా తాము నష్టపోయినట్లు ప్రజలను నమ్మించడానికి ప్రయత్నించిందని, కానీ తాము ఎన్నటికీ ఓడిపోమని దేశ ప్రజలకు తెలుసునని మోడీ స్పష్టం చేశారు.

కవితపై చార్జ్ షీటు దాఖలు

అక్షర దర్బార్, ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ(సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై అడిషనల్ చార్జ్ షీట్ నమోదు చేసింది. అంతకుముందు ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరు సప్లిమెంటరీ చార్జ్ షీట్‌లను దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆప్ లీడర్లకు కిక్ బ్యాక్‌ల రూపంలో రూ.వంద కోట్లను కవిత అందించినట్లు ఈడీ తెలిపింది. అదే సమయంలో బెనిఫిట్ల రూపంలో తాను స్థాపించిన ఇండోస్పిరిట్ అనే సంస్థ నుంచి రూ.192 కోట్లను ప్రాఫిట్లుగా పొందినట్లు పేర్కొంది. మొత్తం కలిపి రూ.292 కోట్ల లావాదేవీలు జరిగినట్లు పేర్కొంది. 2024 మేలో తొలిసారిగా ఈడీ కవిత పేరును చార్జ్ షీట్‌లో చేర్చింది. సౌత్ గ్రూప్‌నకు లబ్ధి చేకూర్చేందుకు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఢిల్లీ ఎక్సైజ్ పాలసీని రూపొందించినట్లు ఈడీ ఆరోపించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగించారు. జూన్ 21 వరకు జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగించారు. తదుపరి విచారణ జూన్ 21కి వాయిదా వేశారు. సీబీఐ చార్జ్‌షీట్‌ను కోర్టు పరిగణలోకి తీసుకుంది. అయితే కవిత జైల్లో చదువుకునేందుకు పుస్తకాలు కావాలని కోరారు. కవితకు పుస్తకాలు ఇచ్చేందుకు కోర్టు అంగీకరించింది.

తెలంగాణలో రానున్నది మోడీ ప్రభుత్వం

నర్సంపేట పట్టణంలో బీజేపీలోకి భారీ చేరికలు

బీజేపీ జిల్లా నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట, అక్షర దర్బార్ : భవిష్యత్తులో తెలంగాణ రానున్నది బిజెపి మోడీ ప్రభుత్వమేనని వరంగల్ జిల్లా బిజెపి నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు శుక్రవారం నర్సంపేట పట్టణంలోని పలు వార్డుల నుండి భారీ సంఖ్యలో పలు పార్టీల నాయకులు కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరగా రాణా ప్రతాప్ రెడ్డి వారికి కాషాయం కండువాలు కప్పి ఆహ్వానించారు అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడా రు. నియోజవర్గంలో రానున్న గ్రామపంచాయతీ , మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున యువతకు పెద్ద ఎత్తున అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గాని, నర్సంపేట నియోజకవర్గంలో గాని యువతకు కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నది రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేస్తామని, ఎలాంటి

మచ్చలేని సేవా దృక్పథం కలిగిన వారిని ప్రజా ప్రతినిధులు గా తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో. నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరాములు, మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామ చందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు, 4వ వార్డ్ కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్ , 3వ వార్డు కౌన్సిలర్ బానోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ రెసిడెన్సియల్స్ చేరండి..

మేడ్చల్ / కాప్రా / జవహర్ నగర్, జూన్ 7: అక్షర దర్బార్ మైనార్టీ విద్యార్థులు రెసిడెన్షియల్ పాఠశాలలో చేరి... బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని మైనార్టీ కమిటీ నాయకులు అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ కార్పొరేషన్ లోని మైనార్టీలు రెసిడెన్షియల్ పాఠశాలలో చేరాలని కోరుతూ మైనార్టీ కమిటీ సభ్యులు ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాధిక్, అహ్మద్ పాషా , మతిన్, ఖాసీ, శంషొద్దిన్, ఇమామ్, ఫైసల్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పనులు వేగవంతం చేయండి

- ఎన్డీఎస్ఏ నివేదికల ఆధారంగానే పునరుద్ధరణ పనులు
- 94 వేల కోట్లకు వడ్డీ కడుతున్నాం
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అన్నారం మేడిగడ్డ ప్రాజెక్టుల సందర్శన

అక్షర దర్బార్, మహాదేవపూర్ : గత ప్రభుత్వంలో 94 వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం మేడిగడ్డ ప్రాజెక్టులు నిరుపయోగమాయ్యాయని గత ప్రభుత్వం చేసిన అప్పుకు వడ్డీ కడుతున్నామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం అన్నారం మేడిగడ్డ పురోగతి పనులను పర్యవేక్షించడానికి వచ్చిన మంత్రి మేడిగడ్డ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలోనే అక్టోబర్ 21న మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగిపోయిందని తమ ప్రభుత్వం డిసెంబర్ 7న కొలువు తీరిందని ఆ తర్వాత వెంటనే దేశంలోనే బ్యారేజ్ డ్యామ్ లకు పేరుగాంచిన పార్లమెంటులో చట్టబద్ధంగా ఉన్న ఎన్ డీ ఎస్ ఏ సంస్థకు లేఖ రాసి ప్రాజెక్టు లోపాలను తెలుపాలని కోరామని అన్నారు. దాంతో సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ ఏర్పడి పలుసార్లు డ్యాములను సందర్శించి లోపాలను కనుగొని మధ్యంతర నివేదికలు ఇచ్చిందని ఆ నివేదికల ఆధారంగానే పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రాజెక్టు సందర్శనలకు రాలేకపోయామని, కోడ్ ముగియగానే పునరుద్ధరణ పనులపై దృష్టి సారించామని ఆయన తెలిపారు. పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని అధికారులకు సూచించారు. మంత్రి వెంట మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఈ ఎన్ సీ అనిల్ కుమార్, భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, పలు శాఖల ఇంజినీరింగ్ అధికారులు పునరుద్ధరణ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ, ఆఫ్ కాన్ సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి

అక్షర దర్బార్, వరంగల్: వరంగల్ లోని భద్రకాళి అమ్మవారి దేవాలయాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం సందర్శించి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. దేవాలయానికి చేరుకున్న మంత్రికి పూజారులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ దేవాలయంలో దీపారాధన చేపట్టారు. దేవాలయ ప్రధాన పూజారి భద్రకాళి శేషు ఆధ్వర్యంలో పూజారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాదాలయ అధికారులు అమ్మవారి ఫోటోతో కూడిన జ్ఞాపికను మంత్రికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళ దొంగ అరెస్టు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఒంటరి మహిళా రోగులను లక్ష్యంగా చేసుకొని గొలుసు చోరీ లకు పాల్పడుతున్న మహిళా దొంగ ను మట్టేవాడ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ మహిళా కిలాడీ నుండి పోలీసులు రెండు లక్షల యాభై వేల రూపాయల విలువైన 35 గ్రాముల బంగారు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబందించి వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ వివరాలు వెల్లడిస్తూ కరీంనగర్ జిల్లా ముల్కనూర్ కు చెందిన తురసటి శారద సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఒంటరి రోగులతో పరిచయం పెంచుకొని వారితో చనువు ఉంటూ సదరు మహిళా రోగులను నిందితురాలు నిర్మానుష్యమైన ప్రదేశాలకు తీసుకవెళ్ళి అక్కడ మహిళా రోగులను అదును చూసుకొని బెదిరింపులు పాల్పడంతో పాటు కొట్టి వారి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు దూసుకెళ్లింది. ఇదే తరహాలో నిందితురాలు గత నెల 28వ తేదిన చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి వచ్చిన మహిళా రోగి వద్ద బంగారు గొలుసును చోరీ చేసింది. ఈ సంఘటన పై భాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన మట్టేవాడ పోలీసులు కేసు నమోదు చేసి ఇన్ స్పెక్టర్ గోపి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించి నిందితురాలిని గుర్తించడం జరిగింది. నిందితురాలు మరో మారు చోరీ చేసేందుకు ఎంజీఎం కు వచ్చినట్లు పోలీసులకు పక్కా సమాచారం రావడంతో ఎస్. ఐ విఠల్ తన సిబ్బందితో వెళ్ళి నిందితురాలిని అదుపులోకి తీసుకుని విచారించగా నిందితురాలు నేరాన్ని అంగీకరించడంతో పాటు గతంలో ఎల్కతుర్తి, హుజురాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడినట్లుగా అంగీకరించింది. ఆమె ఇచ్చిన సమాచారంతో చోరీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకొని మహిళా దొంగను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటనలో నిందితురాలిని పట్టుకోవడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన మట్టేవాడ ఇన్ స్పెక్టర్ గోపి, ఎస్. ఐ విఠల్, కానిస్టేబుళ్ళు అలీ, హరికాంత్, రాజేందర్, మహిళా కానిస్టేబుల్ రమ్యలను వరంగల్ ఏసీపీ అభినందించారు.

గ్రూప్ -1 పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత

- 35 వేల మంది అభ్యర్థులకు 76 సెంటర్లు
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, హనుమకొండ: ఈ నెల 9న జరుగనున్న గ్రూప్ –I ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపియస్ సి) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ –I ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 76 సెంటర్లలో 35 వేల మంది అభ్యర్థులు హాజరవుతున్న గ్రూప్ – 1 ప్రిలిమినరీ పరీక్షకు అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపు పరీక్ష కేంద్రానికి హాజరు కావల్సి ఉంటుందని, ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించ బడదని పేర్కొన్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించాలని సీపీ సూచించారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి 144 అమల్లో ఉంటుందని, ఎవరైనా పోలీస్ అధికారుల అనుమతి లేకుండా సభలు సమావేశాలు, ర్యాలీ నిర్వహించడం నేరమని తెలిపారు. ఎవరైనా ఉత్తర్వులు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.

అభ్యర్థులకు సూచనలు

- పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను ఎగ్జామ్ హాల్ లోనికి అనుమతి ఇస్తారని, 10 గంటలకు ఎగ్జామ్ సెంటర్ గెట్ మూసివేయడం జరుగుతుందని, 10 గంటల తర్వాత ఒక సెకండ్ ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు.
- ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ లోని నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలి
- అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఉద్యోగి గుర్తింపు కార్డ్, ఓటర్ గుర్తింపు కార్డ్ లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుంది
- హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా కనిపించక పోతే 3 కలర్ ఫోటోలు తీసుకొని, హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావాలి.
- అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందుస్తుగా చూసుకున్నట్లయితే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు.
- ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారు
- ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, ఘూస్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదు
- ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదు. అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకు వెళ్ళడానికి వీలుగా ఉంటుంది.
- అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తెలితే చట్ట రీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శివార్లలో డంప్‌లు

- వరంగల్ నగరం బయట ప్రత్యేక గోదాములు
- దిగుమతి సరుకు ఈ గోదాముల్లోనే డంప్
- ఆ తర్వాత నేరుగా అమ్మకందారులకు సరఫరా
- వివరాలు సేకరిస్తున్న ప్రభుత్వ నిఘా విభాగాలు
- వెలుగులోకి వస్తున్న కొత్త డాన్ లు, వ్యాపారుల పేర్లు
- చర్చనీయమైన 'అక్షర దర్బార్' కథనం

అక్షర దర్బార్, నిఘా విభాగం: గుట్కా డాన్ లు నిషేధిత గుట్కా, పాన్ మసాలా నిలువలను వరంగల్ మహానగరం శివార్లలో డంప్ చేస్తున్నట్లు తెలిసింది. ఈ డంప్ ల నుంచి వాహనాల ద్వారా తమకు టచ్ లో ఉన్న అమ్మకందారులకు గుట్కా, పాన్ మసాలాల ఉత్పత్తులను సరఫరా చేస్తున్నట్లు సమాచారం. తాజాగా గుట్కా, పాన్ మసాలాలపై నిషేధం అమల్లోకి రావడంతో ప్రస్తుతం గుట్కా వ్యాపారంపై చర్చ తెరపైకి వచ్చింది. గతళమే 24 నుంచి గుట్కా, పాన్ మసాలా ఉత్పత్తులపై ఏడాది పాటు నిషేధం విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయటం, అయినా వరంగల్ లోని గుట్కా డాన్ లు కొందరు పెద్ద మొత్తంలో గుట్కా, పాన్ మసాలాల ఉత్పత్తులను దిగుమతి చేసుకొని అమ్మకందారులకు సరఫరా చేస్తుండటంపై గురువారం 'అక్షర దర్బార్' పత్రికలో 'బ్యాన్ బిజినెస్' శీర్షిక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గుట్కా డాన్ లు, రవాణా, అమ్మకందారుల్లో కలకలం సృష్టించింది. నిషేధం అమల్లోకి వచ్చినప్పటికీ గుట్కా, పాన్ మసాలా రవాణా, నిలువలు, అమ్మకాలు యధాతథంగా కొనసాగుతుండటం చర్చనీయాంశమైంది. 'అక్షర దర్బార్' కథనంతో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఇపుడు నిషేధిత గుట్కా, పాన్ మసాలా ఉత్పత్తుల రవాణా, నిలువలు, విక్రయాలపై దృష్టి సారించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గుట్కా డాన్ లు, రవాణా, అమ్మకందారుల వివరాలను తమ నెట్ వర్క్ ద్వారా సేకరిస్తున్నారు. గుట్కా వ్యాపారంలో ఒక్కొక్కరు రోజుకు ఎంత బిజినెస్ చేస్తున్నారు, ఆయా గుట్కా డాన్ ఎక్కడినుంచి గుట్కా, పాన్ మసాలా ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నాడు, అతను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అమ్మకందారుల్లో ఎవరెవరికి సరఫరా చేస్తున్నాడు, అమ్మకందారుల్లో ఎవరెవరు ఎంత వరకు విక్రయిస్తున్నారు, ఈ దంద అంతా ఎలా సాగుతుంది అనేది సమగ్రంగా తెలుసుకునే పనిలో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయా ప్రాంతంలోని కొత్తగా వ్యాపారంలోకి అడుగుపెట్టిన పలువురు గుట్కా డాన్ లు, అమ్మకం దారుల విషయం వెలుగులోకి వస్తున్నట్లు తెలిసింది.

- ఎక్కడెవరు..?

నిషేధం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రస్తుతం గుట్కా, పాన్ మసాలా ఉత్పత్తుల నిలువలు, రవాణా, అమ్మకందారుల వివరాలను సేకరిస్తూనే వీరిలో సుదీర్ఘకాలంగా ఈ దందాలో ఉన్నది ఎవరెవరు? కొత్తగా ఈ బిజినెస్ లోకి వచ్చి చేస్తున్నది ఎవరు అనేది తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలో వరంగల్ లో చాలా కాలంగా గుట్కా బిజినెస్ చేస్తున్న డాన్ లలో జమీల్ ప్రస్తుతం ఫామ్ లో ఉన్నట్లు నిఘా విభాగాల దృష్టికి వచ్చిందని సమాచారం. మిగతా వాళ్ళు కూడా వ్యాపారంలో ఉన్నా వరంగల్ లోని ఓ ప్రాంతానికి చెందిన జమీల్ తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించినట్లు నిఘా విభాగాల అధికారులు గుర్తించారని తెలిసింది. ఇదే సమయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వంగపహాడ్ కు చెందిన వ్యాపారుల్లో కూడా ఒకరు తన గుట్కా బిజినెస్ విస్తృతం చేసినట్లు బయటకు వచ్చింది. ఇతనితో పాటు వరంగల్ లోని గుట్కా డాన్ లు తాము దిగుమతి చేసుకుంటున్న గుట్కా నిల్వలను వరంగల్ నగర శివారులలోని తమ గోదాముల్లో డంప్ చేసి, శివారులోని ఈ గోదాముల నుంచి పరకాల, భూపాలపల్లి, కాటారం, మహాదేవపూర్, ములుగు, ఏటూర్ నాగారం, నర్సంపేట, మహబూబాబాద్, వర్ధన్నపేట, తొర్రూరు, మరిపెడ తదితర ప్రాంతాల్లోని అమ్మకందారులకు గుట్కా నిల్వలను వాహనాల ద్వారా ప్రతిరోజు పెద్ద మొత్తంలో సరఫరా చేస్తున్నట్లు సమాచారం. తాము సేకరిస్తున్న గుట్కా డాన్ లు, అమ్మకందారుల వివరాలపై ఒక నివేదికను రూపొందించే పనిలో నిఘా విభాగాలు ఉన్నట్లు తెలిసింది.

మురుగు... పరుగు... కనుమరుగయ్యేదెప్పుడు?

- పార్కులో మురుగునీటితో... చెరువును తలపించెను
- పందులకు ఆవాసంగా మురుగు... దుర్వాసనతో ప్రజల అవస్థలు
- గబ్బిలాల్పేట్ వెళ్లేదారిలో వెళ్లాలంటే ముక్కుమూయాల్సిందే
- వానకాలం ముంచుకొస్తున్న అటువైపు చూడని అధికారులు... పాలకవర్గం సభ్యులు

అక్షర దర్బార్, జవహర్ నగర్ : వానాకాలం ముంచుకొస్తుంది... మురుగునీటితో పందులు, దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. అటు వైపు వెళ్ళాలంటే ముక్కుమూసుకొని పోవాల్సిందే. జవహర్ నగర్ కార్పొరేషన్ గబ్బిలాల్పేటు వెళ్ళే దారిలో మురుగునీరు పార్కుస్థలంలో చెరువును తలపిస్తుంది. కలుషితమైన రసాయనాలుగా తయారై ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. కాలనీల ప్రజలు దుర్వాసను భరించలేక రోగాల పాలవుతున్నారు. పనుల కోసం పట్టణాలకు వెళ్ళే ప్రజలు నిత్యం వేలాది మంది ఈ రోడ్డు వెంబడే ప్రయాణం సాగించాల్సి వస్తోంది. దుర్వాసనకు భరించలేక ముక్కుమూసుకునే పోతుంటే ఊపిరాగినంత పని అవుతుంది.

వానాకాలం ముంచుకొస్తున్న పట్టింపేది..

వానాకాలం ముంచుకొస్తున్న మురుగు నీటిని పంపేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. సీజనల్ వ్యాధులు సంభవించకముందే మేల్కొంటే మేలాని ప్రజలు వేడుకుంటున్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పథకంతో ఎస్ఆర్ఎస్పీ డీబీఎం

38 కాలువ ద్వారా చివరి ఆయకట్టుకు నీరందించండి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే జీఎస్సార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ పథకంతో ఎస్ఆర్ఎస్పీ డీబీఎం – 38 కాలువ ద్వారా భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి , రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాల్లోని చివరి ఆయకట్టుకు నీరందించి, అన్ని చెరువులను నీటితో నింపాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని శుక్రవారం మేడిగడ్డ బ్యారేజీ వద్ద కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు కోరారు. ఈ మేరకు వారికి ఎమ్మెల్యే రెండు వినతి లేఖలను అందజేశారు. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ కవర్ కానటువంటి గ్యాప్ ఆయకట్టు ద్వారా భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం, భూపాలపల్లి మండలాల్లోని సుమారు 25 వేల ఎకరాలకు నీటిని అందించడం జరుగతుందని వివరించారు. ఈ రెండు ప్రాజెక్టులపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి త్వరలోనే ప్రాజెక్టులకు మంజూరు చేయించి ఇస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.

ప్రజలకు మేలైన వైద్య సౌకర్యం కల్పించాలి

మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు.

అక్షర దర్బార్, పరకాల : గత ప్రభుత్వం హయాంలో మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ కోసం నడికూడ మండల కేంద్రంలో ప్రాథమిక చికిత్స కేంద్రం(పీ హెచ్ సీ సెంటర్) ను శాంక్షన్ చేయించడం జరిగిందని నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు తెలిపారు. ప్రారంభోత్సవ సమయంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున శంకు స్థాపన పనులు మధ్యలోనే ఆగిపోయాయి. దీనిని ఆసరాగా తీసుకున్న ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని పీ హెచ్ సీ ని తరలించేందుకు కుట్రలు పన్నుతున్నట్లు సమాచారం అందడంతో.. దీనిపై పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నడికూడ మండల కేంద్రంలో పి హెచ్ సీ సెంటర్ ను పునరుద్ధ రించాలని దీనివలన మండల కేంద్రంలోని 14 గ్రామాల ప్రజలు అత్యవసర వైద్య సేవలు, ప్రాథమిక చికిత్సలు అందు తాయని సూచించారు.

గ్రేటర్ లో ఫ్రైడే.. డ్రై డే

అక్షర దర్బార్, వరంగల్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో శుక్రవారం "ఫ్రైడే డ్రై డే" సందర్భంగా దోమల నివారణ చర్యలు తీసుకోవడం జరిగిందని జీడబ్ల్యూఎంసీ బయాలజిస్ట్ మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 10 వారాలు దోమ లార్వాలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. నీరు నిల్వ ఉన్న మురికి కుంటల్లో, ఓపెన్ ప్లాట్స్, నీరు నిల్వ ఉన్న గుంటల్లో సుమారు 360 ఆయిల్ బాల్స్ ను వేయడంతో పాటు ఎంఎల్ ఓ ఆయిల్ క్రోమో పాస్ ను పిచికారి చేయడం జరిగిందని బయాలజిస్ట్ తెలిపారు.